'రామగుండం ఎత్తిపోతల' ప్రారంభానికి సన్నద్ధం

ఎత్తిపోతల పథకం కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, అధికారులు

అంతర్గాం, జనవరి 6: రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ముర్మూరులోని రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆయన సందర్శించి, మాట్లాడారు. చివరి ఆయకట్టు సాగునీరు అందించేందుకు ₹70కోట్లతో చేపట్టిన రామగుండం ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను రెండు వారాల లోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ముర్మూరు వద్ద ఉన్న పంప్‌హౌస్ ద్వారా 12,146 ఎకరాలు, కుక్కలగూడురు వద్ద ఉన్న పంప్ హౌస్ ద్వారా 1,250 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ఆయన వెం ట నీటి పారుదల శాఖ ఈఈ స్వామి, డీఈ శరత్‌బాబు, ఏఈఈ కార్తీక్, తహసీల్దార్ రవీందర్ ఉన్నారు.

డ్రోన్ సేవలు విస్తృతం చేయాలి

పెద్దపల్లి, జనవరి6: వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలు విస్తృతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం బంధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ సర్వీసెస్‌ను ఆయన సందర్శించి, మాట్లాడారు. ఏడాది కాలంలో పెద్దపల్లి జిల్లాలో 22 డ్రోన్స్ విక్రయించామని, డ్రోన్స్‌కు సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని, 5 డ్రోన్లు అద్దె పద్ధతిలో అందుబాటులో ఉన్నాయని నిర్వాకులు తెలిపారు. అలాగే డ్రోన్ ఆపరేటింగ్‌పై నిరుద్యోగ యువతకు ఉతచింగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట డీఏవో దోమ ఆది రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో 42 దరఖాస్తులు వచ్చాయి. 26 రెవెన్యూ, 16ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ ధర్నా

జ్యోతినగర్ (రామగుండం), జనవరి 6: దక్షిణమధ్య రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్‌కు డీఏ అనుగుణంగా కిలోమీటరు రేట్‌ను డ్రైవర్లు, అసిస్టెంట్లు, గార్డులకు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం రామగుండం రైల్వే స్టేషన్ వద్ద సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ రామగుండం బ్రాంచ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఎం రామారావు మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 50శాతం డీఏను గతేడాది జూలై నుంచి పెంచిన రన్నింగ్ అలవెన్స్‌లు పెంచడానికి రైల్వే బోర్డు యాజమాన్యం నిరాకరించిందన్నారు. డీఏ రేట్‌కు అనుగుణంగా మైలేజీ రేట్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే రన్నింగ్ అలవెన్స్‌లపై 70శాతం ఆదాయపు పన్ను మినహాయించాలని కోరారు. ఇక్కడ యూనియన్ కార్యదర్శి ఓవై స్వామి, నాయకులు మోసన్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

పాలకుర్తి, జనవరి 6: జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన పుట్నూర్‌లోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులను సోమవారం ఎంఈవో విమల అభినందించారు. ఇటీవల సోమగూడెంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థినులు తేజస్వి, దివ్యశ్రీ, అర్చన, అక్షయ, రిషిత, స్పందన గోల్డ్‌మెడల్.. అబిజ్ఞ, సంజన, సాయికీర్తన, సింధు, ఆస్పిత, సుహాని సిల్వర్‌మెడల్.. త్రిశాలి, అమ్ములు, సంధిత, హాసిని, రక్షిత బ్రోన్జ్ మెడల్ సాధించారు. వీరిని ఎంఈవో విమల, కరాటే మాస్టర్లు రామ్, లక్ష్మణ్, గ్రాండ్‌మాస్టర్ కే సందానందం అభినందించారు.

ఉపాధ్యాయుడికి రజత పతకం

రామగిరి, జనవరి 6: కల్వచర్ల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మల్లారపు శంకర్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ చాంపియన్‌షిప్ పోటీల్లో (400మీటర్ల విభాగం) జిల్లా తరపున పాల్గొని రజత పతకం పొందారు. అలాగే అండర్-55 పురుషుల విభాగంలో ఐదు కిలోమీటర్ల నడక పరుగులో పాల్గొన్నారు. భోజన్నపేటకు చెందిన శంకర్ భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. తాను పని చేస్తున్న పాఠశాల విద్యార్థులకు హిందీతోపాటు ఖాళీ సమయంలో పలు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Syeda Mahek D/o Syed Habeebullah (wife of shaik shahid afridi), Age: 22, occ: Business, H.No. 2-8-66/1/2, Faran Street, Peddapally, All that part and parcel of open plot in Sy.No. 13-14-15/2/2/2, out of extent of 240 Sq.yards, eq to 201.37 sq.meters, ward no.2 & block no. 7 is bounded by, లో కల ఈ హద్దులు.

North: SRSP Canal Road
South: Open plot no. 3 of vendor
East: 12'-0" wide Joint way
West: Open plot no. 1 of B. Srikanth

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిరాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ గంట అంజయ్య, S/o. రాములు, Age: 35, వృత్తి: బిజినెస్, H.No. 11-1-175/1/B, అల్లూర్, 8వ ఇంక్లైన్ కాలనీ, గోదావరిఖని, మండలం రామగుండం జిల్లా పెద్దపల్లి, బందంపల్లి H/o పెద్దపల్లి గ్రామము కోడ్ నెంబర్ 2016012 యందలి సర్వే నెంబర్ 358, విస్తీర్ణము: 484.44 గజములు, 405.04 చ.మీ గల ఖాళీస్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారం హద్దులు. లో కల ఈ హద్దులు.

ఉత్తరం: 20 ఫీట్ల వెడల్పు గల రోడ్
దక్షిణం: దామోదరి శంకరయ్య గారి ఖాళీ స్థలం
తూర్పు: అమ్మిన వారి ఖాళీ స్థలం
పడమర: 33 ఫీట్ల వెడల్పు గల రోడ్

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిరాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

కళ ధర్‌రెడ్డికి విద్యారత్న అవార్డు

రామగిరి, జనవరి 6: రత్నాపూర్ జీపీ పరిధి రాంనగర్‌కు చెందిన కలసాని కళాధర్‌రెడ్డి విద్యారత్న అవార్డు అందుకున్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల సుదర్శనం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి ఈ అవార్డును అందజేశారు.

నడకతోనే అరోగ్యం

సుల్తానాబాద్, జనవరి 6: నిత్యం నడకతోనే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉంటాడని 303 వాకర్స్ ఇంటర్‌నేషనల్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి పెద్దపల్లి ఐటీఐ వాకర్స్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, రాజమల్లు, సంపత్‌రెడ్డి, సతీశ్, రాజమౌళి, బీ రవీందర్, మంద శ్రీనివాస్, కొమురవెల్లి భాస్కర్, కొలిపాక రవీందర్, ఎల్లయ్య, పరశురామ్, శ్రీనివాస్, వెంకటేశ్ ఉన్నారు.

జీపీకి ఆదాయం

సుల్తానాబాద్ రూరల్, జనవరి 6: గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఇంటింటా తిరిగి సేకరించిన తడి, పొడి చెత్త, ప్లాస్టిక్‌ను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి, అక్కడ ప్లాస్టిక్, సీసాలు వేరు చేసి విక్రయిస్తుంటారు. వచ్చిన నగదును జీపీ ఖాతాలో జమ చేస్తుంటారు. కానీ కదంబాపూర్ జీపీ కార్యదర్శి వినోద్ కృష్ణ మాత్రం ఆ నగదును జీపీ కార్మికులకు ఇస్తున్నాడు. రసీదు కట్ చేసి తన సొంత డబ్బులను జీపీ ఖాతాలో జమ చేస్తున్నారు. ఈ విషయమై కార్యదర్శిని అడుగగా, జీపీ కార్మికులను చేత్త సేకరించే విషయంలో పోత్సహిస్తే మరింతగా ఉత్సాహంగా పని చేస్తారని తెలిపారు.

నమ్మించి నట్టేట ముంచారు

సుల్తానాబాద్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నాను అడ్డుకుంటున్న పోలీసులు

- ఎన్నికల హామీలను అమలు చేయాలి
- 'రైతు భరోసా' ఎకరానికి ₹15వేలు ఇవ్వాల్సిందే
- లేదంటే ఊరుకునేది లేదు
- మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్
- పార్టీ పిలుపు మేరకు జిల్లాలో నిరసన

పెద్దపల్లి, జనవరి 6: సీఎం రేవంత్‌రెడ్డి రైతులను నమ్మించి నట్టేట ముంచారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. ఏడాది కాలంగా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న అన్నదాతల ఆశలను ఆవిరి చేశారని విమర్శించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని.. లేదంటే ఊరుకునేదే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కోయడ సతీశ్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు రహీం, చంద్రమౌళి, ఎక్స్ ఎంపీటీసీలు వైద శ్రీనివాస్, పీ లక్ష్మణ్, ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచులు తీగల సదయ్య, దాతు సదయ్య, నాయకులు సయ్యద్ మొబీనొద్దీన్, పెంచాల శ్రీధర్, ఖదీర్‌ఖాన్, వెన్నం రవి, పల్లె మధు, ఎడ్ల మల్లేశం, నెత్తయ్య సతీశ్, శ్రీధర్, బొడ్డుపల్లి రమేశ్, ఎండీ సలావుద్దీన్, సయ్యద్ జావిద్, బుర్ర నరేశ్, బొంకూర్ అఖిల్, బొంకూరి నిఖిల్, ప్రేమ్‌సాగర్, కొమ్ము సతీశ్, ఖాదర్, అన్వేష్, మేకల కుమార్, ఈదునూరి జైపాల్, బండారి భూమయ్య, కారుపాకల శంకర్, కనకయ్య, కొంత సురేందర్, దేవేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'రైతు భరోసా'తో దగా: పుట్ట మధూకర్

మంథని రూరల్, జనవరి 6: ఏడాది పాలనలో ఇచ్చిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. రైతుభరోసాతో మరోసారి రైతులను దగా చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. రైతుభరోసాపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా సోమవారం మంథని మండలం ఎగ్లాస్‌పూర్ శివారులోని ఓ రైతు పంట పొలంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీ పత్రాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి బురదలో పాతర వేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు లోడారి రాములు, గుజ్జుల రాజిరెడ్డి, పోతిపెద్ది కిషన్‌రెడ్డి, జంజర్ల శేఖర్, జక్కుల ముత్తయ్య, అత్తే చంద్ర మౌళి, మంథని లక్ష్మణ్, గువ్వల రాజు, భాస్కర్, పర్వతాలు యాదవ్, తదితరులు ఉన్నారు.

రైతులను కాంగ్రెస్ మోసం చేస్తోంది

సుల్తానాబాద్, జనవరి 6: కాంగ్రెస్ పార్టీ రైతులను అన్ని రకాలుగా మోసం చేస్తోందని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం సుల్తానాబాద్‌లో పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో రైతుబంధు ద్వారా ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి సాయం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా.. అసమర్థ పాలన చేస్తోందని విమర్శించారు. రూ.15వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి రైతులను పూర్తిస్థాయిలో మోసం చేసిందన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు చెల్లించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు పాల రామారావు, మోహన్‌రెడ్డి, మోలూగూరి అంజయ్యగౌడ్, బోయిని రాజమల్లయ్య, సూరశ్యాం, తిప్పారపు దయాకర్, దీకొండ భూమేశ్, పసెల్ల సంపత్, తోట వెంకటేశ్, మియ్యాపురం శ్రీనివాస్, ఫకీర్‌యాదవ్, రఫీక్, సాజిద్, వెయికండ్ల నరేందర్, గందె మల్లికార్జున్, సురేశ్ పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన పత్తి ధర

పెద్దపల్లి, జనవరి 6: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర స్వల్పంగా పెరిగింది. ఈ సీజన్‌లో తొలిసారిగా ₹7,200 మార్కును దాటింది. సోమవారం క్వింటాల్ పత్తి గరిష్ట ధర ₹7,244 పలికింది. 195మంది రైతుల నుంచి 806క్వింటాళ్ల పత్తిని ప్రైవేట్ వ్యాపారులు కొన్నారు. గరిష్ట ధర ₹7,244, కనిష్ట ధర ₹6,616 లభించిందని ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజు తెలిపారు.

ఉత్తమ నటిగా 'జక్కని శ్రీలత'

కోల్‌సిటీ, జనవరి 6: హైదరాబాద్‌లోని బాబా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతులైన కళాకారులకు ఉత్తమ నటులుగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ క్రమంలో గోదావరిఖనికి చెందిన కళాకారిణి జక్కని శ్రీలత అవార్డు లభించింది. శ్రీలత వృత్తిపరంగా పోలీస్‌శాఖ టాస్క్‌ఫోర్సు విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తూనే.. మరోవైపు సమాజంలో నేరాలపై ప్రజలను జాగృతం చేసే దిశగా పలు సందేశాత్మక లఘు చిత్రాల్లో నటించింది. నెలసరి వేతనం నుంచి జయ హో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలు, విద్యార్థులకు సహాయం చేస్తున్నది. బాబా అసోసియేట్స్ సంస్థ నిర్వాహకుడు షేక్‌బాబా జిల్లా నుంచి ఉత్తమ నటిగా అవార్డును ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు.

ఉత్తమ నటి అవార్డు అందుకుంటున్న జక్కని శ్రీలత

ప్రత్యేక లక్ష్యంతో ముందుకుసాగాలి

పెద్దపల్లి రూరల్: విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న కోలేటి దామోదర్ గుప్తా

పెద్దపల్లి రూరల్, జనవరి 6: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసిస్తూ లక్ష్య సాధనతో ముందుకుసాగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పేర్కొన్నారు. రాగినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం సమకూర్చిన లైబ్రరీ పుస్తకాలు, 15సైకిళ్లు, ఇతర సామగ్రిని కోలేటి చేతులమీదుగా అందజేశారు. ఇక్కడ హెచ్ఎంలు ఆగయ్య, సతీశ్, కోలేటి శ్రీనివాస్‌గుప్తా, బుర్ర అంజయ్యగౌడ్, తంగెడ రాజేశ్వర్‌రావు, బెస్ట్‌రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సతీశ్ ఉన్నారు.

పాలకుర్తి, జనవరి6: కన్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బెస్ట్ రన్నర్ ఆధ్వర్యంలో సైకిళ్లు, బ్యాగ్‌లు, ప్లేట్లను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పంపిణీచేశారు. విద్యార్థులకు సైకిళ్లుతోపాటు, పాఠశాలకు రూ.2.50లక్షల బీరువా, సైన్స్ ప్రయోగశాల, సామగ్రిని పంపిణీ చేశారు. ఇక్కడ సంస్థ ప్రతినిధులు కోలేటి సతీశ్, కోలేటి రమేశ్, లింగమూర్తి, కొలేటి సంపత్, కోలేటి శ్రీనివాస్, హెచ్ఎం కమలాకర్‌రావు, ఏఎంసీ చైర్మన్ సుమలత, ఉపాధ్యాయులు విఠల్, శ్రీనివాస్, రాజయ్య, బీ రవినందన్‌రావు, వీ శ్రీనివాస్, జ్యోతి, శంకర్, వనజ ఉన్నారు.

మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

ఓదెల, జనవరి 6: కొలనూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, కొలనూర్‌ను మండలంగా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. కొలనూర్ చుట్టూ దాదాపు 5కిలో మీటర్ల దూరంలో 11గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొత్తగా మండలాల ప్రతిపాదన జరుగుతున్న తరుణంలో కొలనూర్‌ను మండలం చేయాలని కోరారు. అలాగే ప్రజావాణిలో బీఎస్‌పీ నేత సాత్తూరి అనిల్ ఆధ్వర్యంలో కొలనూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్షకు అందజేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే విజయరమణారావు ఈ విషయంలో చొరవ తీసుకోవాన్నారు.

పెద్దపల్లి, జనవరి6: రాగినేడు గ్రామాన్ని పెద్దపల్లి రూరల్ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాగినేడు, బ్రహ్మణపల్లి, కుర్మపల్లి గ్రామాల ప్రజలు, పలు పార్టీల నాయకులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి సమర్పించారు. ఇక్కడ ఆయా గ్రామాల ప్రజలు తంగేడ రాజేశ్వర్‌రావు, మామిడిపెల్లి బాప య్య, సూత్రపు పరమేశ్, గుమ్మడి విజయ్, బుర్ర అంజయ్య, మల్క కుమార్, అంజి, శ్రీను, లక్ష్మణ్, కనకయ్య, మల్లయ్య, లింగ య్య, చారీ, సందీప్ తదితరులు ఉన్నారు.

ఓసీపీ-3ని సందర్శించిన డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 6: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టును సోమవారం సంస్థ డైరెక్టర్ (పీపీఅండ్ పా) జీ వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆర్జీ-1, 2 ఏరియా జీఎంలు లలిత్‌కుమార్, మధుసూదన్‌తో కలిసి ప్రాజెక్టుకు చేరుకుని కార్మికులతో కలిసి క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ ద్వారా ప్రాజెక్టు పని స్థలాలు, బొగ్గు ఉత్పత్తి, రవాణాను పరిశీలించారు. ఆయన వెంట గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి శ్యాంసన్, ఇంజినీర్ రాజాజీ, మేనేజర్ భరత్‌కుమార్, రక్షణాధికారి పాపయ్య, సంక్షేమాధికారి రాజు, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, తదితరులు ఉన్నారు.

మారుపేర్ల సమస్యను పరిష్కరించండి

గోదావరిఖని, జనవరి 6: సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరించాలని బాధితులు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మారుపేర్ల సమస్య ఏండ్లు గడిచినా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. సీఎండీకి విన్నవించేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుంటున్నట్లు వాపోయారు. సమస్యను పరిష్కరిస్తామని నాడు మేనిఫెస్టోలో పెట్టి.. నేడు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వన్ టైం సెటిల్‌మెంట్ కింద మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరించాలన్నారు. ఇక్కడ బాధితులు దుమ్మటి రాజు, తిరుమల శ్రీనివాస్, బొమ్మక కార్తీక్, శ్రావణ్ ఉన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

పెద్దపల్లి కమాన్, జనవరి 6: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సీఎం కప్-2024 రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని డీ స్ఫూర్తి ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక విద్యానికేతన్‌లో స్ఫూర్తికి చైర్మన్ శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఇక్కడ కరస్పాండెంట్ అల్లెంకి రజినీ, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెద్దపల్లి కమాన్, జనవరి 6: ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో పెద్దపల్లి జడ్పీహెచ్ఎస్ (బాలికల)కు చెందిన పదో తరగతి విద్యార్థిని షహెజాది జరిన్ రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సోమవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం అరుణ విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేశారు. ఇక్కడ టీచర్లు దూర్‌దేహాన్, అయేషా ఉన్నారు.

నర్సరీల సందర్శన

రామగిరి, జనవరి 6: మండలంలోని నర్సరీలను డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ కాలిందిని సందర్శించారు. నాగెపల్లి, నవాబ్‌పేట జీపీల పరిధిలోని నర్సరీలను సోమవారం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎంపీడీవో శైలజారాణి, ఏపీవో లక్ష్మణ్, టీఏ సుప్రియ, అఖిల, కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ముత్తారం, జనవరి 6: మచ్చుపేట, మైదంబండలోని నర్సరీలను డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి కలిందిని పరిశీలించారు. ఇక్కడ ఏపీవో లావణ్య, టెక్నికల్ అసిస్టెంట్లు బత్తుల అంజయ్య, ఓంకార్, జీపీ కార్యదర్శులు రవీందర్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ధూమల శ్రావణ్ కుమార్, మెడగొని రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

రామగిరి, జనవరి 6: పన్నూరుకు చెందిన గొల్లపల్లి మధు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి సోమవారం ఎంపటి శశికుమార్ ఆధ్వర్యంలో ఓసీపీ-2 రిలే ఏ కార్మికులు, పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం సభ్యులు రూ.40వేల అందజేశారు. అండగా నిలిచిన మిత్ర బృందానికి మధు భార్య తిరూప అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

గోదావరిఖని, జనవరి 6: సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా దవాఖాన విభాగం ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ పరిధి జనగామలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి వైద్యులు పంపిణీ చేశారు. ఇక్కడ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డాక్టర్ రవి, కార్పొరేటర్ కవిత సరోజిని ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

పెద్దపల్లి రూరల్, జనవరి 6: చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుంటే సమస్యలను నిర్భయంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే స్వప్నరాణి పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో సోమవారం నిర్వహించిన న్యాయజ్ఞాన సదస్సులో గ్రామస్తులకు పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సహాయం కావాలనుకునే వారు నేరుగా రంగంపల్లిలోని కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని, లేదంటే 15100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. ఇక్కడ అధికారులు, సిబ్బంది, న్యాసేవాధికార సంస్థ సభ్యులు, తదితరులు ఉన్నారు.

రైతులు విన్నూత ప్రయోగాలు

సుల్తానాబాద్ రూరల్, జనవరి6: కదంబాపూర్ శివారుతో పాటు పల